కురవి: పరామర్శిస్తున్న ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

### కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్సీ సత్యవతి

కురవి, మార్చి 3 : హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో కురవి మండలం పెద్దతండా గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గుగులోత్ విజయ్ కొడుకు గోవింద్(30) మృతి చెందాడు. మండలిలో బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్సీ, మాజీ మంత్రి సత్యవతిరాథోడ్‌కు గోవింద్ వరుసకు మేనల్లుడు. విషయం తెలిసిన వెంటనే ఆమె పెద్దతండాకు చేరుకొని గోవింద్ మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. గోవింద్ తల్లిదండ్రులను ఓదారుస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్‌పర్సన్ బిందు, మాజీ సర్పంచ్ వనజాశ్రీరామ్, సతీశ్‌రాథోడ్, మన్యుప్యాట్నీ, జగదీశ్‌నాయక్, రఘురాం, వెంకట్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇరిగేషన్ ఎస్ఈకి వినతిపత్రం అందజేస్తున్న చందూలాల్

## ఎస్సారెస్పీ నీళ్లతో చెరువులు నింపాలి

మహబూబాబాద్ రూరల్/ చిన్నిగూడూరు, మార్చి 3 : ఎస్సారెస్పీ కాల్వల ద్వారా వచ్చే నీళ్లతో గ్రామాల్లోని చెరువులు నింపాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆంగోత్ చందూలాల్, సేవాలాల్ సేన నాయకుడు బాదావత్ సురేశ్ అన్నారు. ఈ మేరకు సోమవారం పట్టణంలోని ఇరిగేషన్ ఎస్ఈ నరసింహారావును కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత సెప్టెంబర్ నెలలో అధిక వర్షాలు వల్ల చెరువులకు గండ్లు పడి నీరంతా వృథాగా పోయిందని, దీంతో భూగర్భ జలాలు అడుగంటుతున్నట్లు తెలిపారు. సరిపడా నీళ్లు లేక పంటలు ఎండిపోతున్నాయన్నారు. వెంటనే ఎమ్మెల్యే, ఎంపీ సమస్యను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి పంటలను కాపాడాలని కోరారు.

## విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేత

మరిపెడ, మార్చి 3 : మరిపెడలోని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదవుతున్న విద్యార్థులకు 1996-97లో శ్రీరాఘవ విద్యానికేతన్ పాఠశాలలో చదివే విద్యార్థులు సోమవారం రూ. 5వేల విలువైన పరీక్ష సామగ్రి కిట్ అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం అనంతరావు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు రాజేందర్, రామచంద్రయ్య, యాదయ్య, కోటిరెడ్డి, భాస్కర్, జానీ, ఉపేందర్, సతీశ్ పాల్గొన్నారు.

**గార్లలో..**

.గార్ల : గార్ల బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం డీఎస్ఎఫ్ఐ నాయకులు సాయికుమార్, సూర్యప్రకాశ్ పరీక్ష సామగ్రిని అందజేశారు. పదో తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మాలోత్ శాంతి కుమార్, హెచ్ఎం సుందర్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి నైపుణ్యాలు పెంచుకోవాలి

### డీఈవో రవీందర్‌రెడ్డి

మహబూబాబాద్ రూరల్, మార్చి 3 : ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలంటే ఉపాధ్యాయులు తమ వృత్తి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని అనంతారం ఆదర్శ పాఠశాలలో 2024 ఎస్జీటీ ఉపాధ్యాయులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు గుణాత్మక, నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంవో ఆజాద్, డీఆర్పీలు ప్రవీణ్, నాగముణి, రమేశ్, వీరన్న, ఓంకార్ పాల్గొన్నారు.

రథోత్సవంలో పాల్గొన్న భక్తులు

కురవి మండల కేంద్రంలోని భద్రకాళీ సమేత వీరభద్రస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన రథోత్సవం సోమవారం రాత్రి కనుల పండువగా జరిగింది. స్వామివారిని గ్రామపురవీధుల గుండా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. – కురవి

# 5.4 కిలోల గంజాయి పట్టివేత

### ఇద్దరిపై కేసు నమోదు

గూడూరు, మార్చి 3 : పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులకు 5.4 కిలోల గంజాయి పట్టుబడినట్లు సీఐ సూర్యప్రకాశ్ తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై గిరిధర్‌రెడ్డితో కలిసి ఆయన వివరాలను వెల్లడించారు.సీఐ కథనం ప్రకారం.. గంజాయి తరలిస్తున్నట్లు అందిన పక్కా సమాచారం మేరకు పోలీసులు గూడూరు, మహబూబాబాద్ ఎన్‌హెచ్-365పై మండలంలోని మచ్చర్ల, మట్టెవాడ గ్రామ క్రాస్ వద్ద ఆదివారం పెట్రోలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పోలీసులు ద్విచక్రవాహనంపై ఇద్దరు వ్యక్తులు వెళ్తుండగా ఆపి తనిఖీ చేశారు. వారి వద్ద 2.72లక్షల విలువైన 5.440 కిలోల గంజాయి పట్టుబడగా స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన వారిలో గూడూరుకు చెందిన దామర సుజిత్, పొనుగోడు గ్రామం టేకులతండాకు చెందిన భూక్యా మనేశ్ అనే ఇద్దరు ఉన్నారు. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలనే దురాశతో వీరు ఏపీలోని సీలేరు నుంచి గంజాయిని తీసుకొచ్చి, గూడూరు నుంచి మహబూబాబాద్ తరలిస్తుండగా పట్టుబడినట్లు ప్రాథమిక విచారణలో తేలిందని, ద్విచక్రవాహనం, రెండు స్మార్ట్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. గంజాయి అమ్మినా, తాగినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. సమావేశంలో ఏఎస్సై బిచ్చానాయక్, సిబ్బంది రాజేశ్, ప్రణీత్, అమ్మ, సుధాకర్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సీఐ సూర్యప్రకాశ్

## చివరి ఆయకట్టుకూ సాగునీరు అందాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 3 : జిల్లాలో చివరి ఆయుకట్టుకూ రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యకార్యదర్శి శాంతికుమారి ఆదేశించారు. సోమవారం ఆమె హైదరాబాద్ నుంచి యాసంగి సాగునీటి సరఫరాపై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న పదిరోజులు అధికారులు అప్రమత్తంగా ఉండాలని, తరచూ నీటి సరఫరాను పర్యవేక్షించాలని ఆదేశించారు. చివరి ఆయుకట్టుకు నీరు అందకపోవడం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నట్లు సమాచారం ఉందని, ప్రాజెక్ట్ నుంచి విడుదలైన ప్రతి నీటి చుక్కను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని ఆదేశించారు. రైతులు ఆందోళనకు గురికాకుండా సమృద్ధిగా నీరు సరఫరా చేయాలన్నారు. కార్యక్రమంలో కలెక్టర్ అద్వైత్ కుమార్, అదనపు కలెక్టర్లు లెనిన్‌వత్సల్ టోప్పో, వీరబ్రహ్మచారి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వీడియో కాన్ఫరెన్స్ పాల్గొన్న కలెక్టర్

## పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయాలి

కేసముద్రం, మార్చి 3 : రైతులకిచ్చిన హామీ మేరకు రూ.2లక్షల రుణమాఫీని పూర్తిగా అమలు చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందన్నారు. సన్న రకం అమ్మిన రైతులకు కూడా బోనస్ సరిగ్గా అందించలేదన్నారు. మిర్చి పంటకు క్వింటాలుకు రూ. 25వేలు అందించాలని, పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. పోడు రైతులకు పట్టాలు అందించాలన్నారు. మార్కెట్‌లో రైతుల సరుకులు కొనుగోలు చేసిన వ్యాపారులు డబ్బుల చెల్లింపుల్లో కమిషన్ పేరుతో కోత విధించడంతో రైతులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వర్‌రావు, అంజయ్య, హనుమంతు, బ్రహ్మచారి, వీరన్న పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ఏఐకేఎంఎస్ నాయకులు

## పాఠశాలల సందర్శన

కురవి, మార్చి 3 : మండల కేంద్రంలోని గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, నేరడ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలను సోమవారం జిల్లా బీసీ డెవలప్‌మెంట్ అధికారి నర్సింహస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వంట గదులను పరిశీలించారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ.. జిల్లాకు మంచిపేరు వచ్చేలా అద్భుత ఫలితాలను సాధించాలన్నారు. కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల హెచ్ఎం బాబు, హెచ్‌డబ్ల్యూవో సునీత, కస్తూర్బా స్పెషల్ ఆఫీసర్ సరస్వతి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూలో రాణించిన విద్యార్థులు

ఇనుగుర్తి, మార్చి 3 : రాష్ట్ర స్థాయి కుంగ్ ఫూ పోటీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్‌మెడల్ సాధించినట్లు పాఠశాల హెచ్ఎం, ఎంఈవో రూపారాణి సోమవారం తెలిపారు. విద్యార్థులు వనపర్తి శ్రీలక్ష్మి, గొల్లపల్లి అంజలీదేవి, కుంచాల ఐశ్వర్య కాజీపేటలోని ఫాతిమా నగర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రాష్ట్రస్థాయి అండర్-14 కుంగ్ ఫూ పోటీల్లో పాల్గొని గోల్డ్ మెడల్స్ సాధించారని తెలిపారు. విద్యార్థులు, వారికి శిక్షణ ఇచ్చిన కోచ్ రాజును ఎంఈవో అభినందించారు.

## 25శాతం రాయితీతో ఎల్ఆర్ఎస్

### మార్చి 31వరకు అవకాశం..

తొర్రూరు మార్చి 3 : తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ విజ్ఞప్తి చేశారు. ఎల్ఆర్ఎస్ రుసుము చెల్లించేందుకు మార్చి 31వరకు 25 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 11మంది రుసుము చెల్లించి ప్రొసీడింగ్ పొందారని, మిగతా వారు కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇంటి, నల్లా పన్నులు, దుకాణాల లైసెన్స్ ఫీజులను మార్చి 31లోగా చెల్లించాలన్నారు. ఇంటి పన్నులు చెల్లించకుంటే అధిక వడ్డీ విధించడంతో పాటు, స్థిరాస్తి జప్తు చర్యలు చేపడతామని హెచ్చరించారు. అలాగే, దుకాణాదారులు లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలని, షాపు మూసేసిన వారు లైసెన్స్ క్లోజ్ చేసుకోవాలన్నారు. ఇప్పటికే రెడ్ నోటీసులు జారీ చేసినప్పటికీ స్పందించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్ట స్వామి, టౌన్ ప్లానింగ్ అధికారి రమేశ్ పాల్గొన్నారు.

## పండుగల విశిష్టతపై అవగాహన

గూడూరు, మార్చి 3 : పండుగల విశిష్టతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగిఉండాలని త్రైత సిద్ధాంతం ప్రభోదసేవా సమితి హిందూ జ్ఞానవేదిక జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి అన్నారు. సోమవారం మండలంలోని మట్టెవాడ గ్రామంలో ఫాల్గుణ మాసంలో వచ్చే పండుగలు, వాటి విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత గురించి గ్రామస్తులకు వివరించారు. త్రైత సిద్ధాంత భగవద్గీతతో పాటు యోగీ ప్రభోదానంద రచించిన ప్రచురణలను గ్రామస్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో లలిత, సుష్మ, హేమలత, స్వరూప, రేఖ, కృష్ణ, కాలయక్తి, ఈశ్వర్, సుజాత, వీరస్వామి, వంశీకృష్ణ, వీరలక్ష్మి, ఇందు పాల్గొన్నారు.

మట్టెవాడ గ్రామంలో గ్రంథాలు అందిస్తున్న బాధ్యులు

## దేశంలో మహిళలకు రక్షణ కరువు

బయ్యారం : దేశంలో మహిళలకు రక్షణ కరువైందని పీవోడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఊకే పద్మక్క, రాష్ట్ర నాయకురాలు తుడుం అనురాధ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బయ్యారం, గంధంపల్లి గ్రామాల్లో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ... దేశంలో బీజేపీ పాలనలో మహిళలకు రక్షణ లేదని, లైంగిక దాడులు, హత్యలు పెరిగిపోయాయన్నారు. సనాతన ధర్మం పేరుతో మహిళలను పని మనుషుల్లాగా ఇంటికే పరిమితం చేయడం, చిన్నచూపు చూడడం దుర్మార్గమన్నారు. స్త్రీ, పురుష సమానత్వం కోసం, వెట్టి చాకిరి, అణచివేతకు వ్యతిరేకంగా మహిళలు ఉద్యమించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపైమ ఉద్యమించాలన్నారు.

ర్యాలీలో పాల్గొన్న పీవోడబ్ల్యూ నాయకులు పద్మ, అనురాధ

## ఉద్యమకారులను ఆదుకోవాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 3 : ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల చొప్పున ఇంటి స్థలాన్ని వెంటనే కేటాయించాలని మలిదశ తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకుడు ఇనుగుర్తి సుధాకర్ అన్నారు. ఈ మేరకు సోమవారం మలిదశ ఉద్యమకారుల ఆధ్వర్యంలో కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగా తెలంగాణ ఉద్యమకారులను వెంటనే ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దార్ల శివరాజ్, హైమద్ ఖాన్, రామకృష్ణ, రాజ్‌కుమార్, సాయి, శ్రీనివాస్, అశోక్ పాల్గొన్నారు.

## కులగణన సర్వే రెమ్యునరేషన్ చెల్లించాలి

మహబూబాబాద్ రూరల్, మార్చి 3: కుల గణన సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు వెంటనే రెమ్యునరేషన్ చెల్లించాలని టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు బీ రమేశ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కులగణన సర్వే చేసి నాలుగు నెలలు గడిచినా ఇంతవరకు ఉపాధ్యాయులకు డబ్బులు చెల్లించలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి, లింగారెడ్డి, శివకుమార్, శ్రీనివాస్, కార్తీక్ పాల్గొన్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

కేసముద్రం : అమినాపురం మున్సిపాలిటీ పరిధిలో పని చేసే కార్మికురాలు కొమ్ము యాదమ్మపై దాడి చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ సీనియర్ నాయకుడు చాగంటి కిషన్ మాట్లాడుతూ.. గ్రామలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ప్రాణాలను కాపాడుతున్న కార్మికులపై దాడికి పాల్పడడం సరైందికాదన్నారు. ఈ కార్యక్రమంలో జల్లె జయరాజ్, జాటోత్ మంగీలాల్, సింగారపు యాకమ్మ, కుమారస్వామి, రాజు, శంకర్, కృష్ణ, ప్రశాంత్, బిర్రు కనకలక్ష్మి, టేకుల శ్రీనివాస్, శ్రావణ్, యాకయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థికసాయం

కేసముద్రం : మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన ఫొటోగ్రాఫర్ బండారు శ్రీనివాస్ అనారోగ్యానికి గురికాగా, ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఆర్థిక సాయం అందజేశారు. ఉప్పరపల్లిలో ఆయనను పరామర్శించి రూ.17,550లు అందజేసి, అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అనుమాస కుమార్, షేక్ అప్జల్, బుర్ర నరేశ్‌రెడ్డి, కరుణాకర్, సతీశ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

**ఆర్ఎంపీ కుటుంబానికి..**

కేసముద్రం, మార్చి 3 : మండలంలోని ధన్నసరి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ గోపాల వెంకట్‌రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన కుటుంబానికి సమ్మయ్యగౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ అంబటి మహేందర్‌రెడ్డి, ఎర్రంశెట్టి అశోక్, సురేశ్, నరేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, మునీష్‌గౌడ్, మహేశ్ పాల్గొన్నారు.

## మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తొర్రూరు, మార్చి 3 : మండలంలోని కన్నాతండా సమీపంలో ఆకేరువాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు పోలీసులు సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మూడు ట్రాక్టర్లు పట్టుకొని సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తొర్రూరు ఎస్సై ఉపేందర్ తెలిపారు. అక్రమంగా ఇసుక తవ్వినా, రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ సాయికిరణ్, రాజు, మధు పాల్గొన్నారు.

## దాట్లలో రెండు ఆలయాల్లో చోరీ..

దంతాలపల్లి, మార్చి 3 : దాట్ల గ్రామంలోని రెండు ఆలయాల్లో చోరీ జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. గ్రామంలో పెద్దచెరువు కట్టపై ఉన్న గంగమ్మ తల్లి ఆలయంలోని హుండీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. అలాగే పెద్దమ్మ తల్లి ఆలయంలోని హుండీని పగలగొట్టి నగదు ఎత్తుకెళ్లారు. గ్రామస్తుడు పంజా భిక్షం ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## ఉరేసుకొని యువతి ఆత్మహత్య

మహబూబాబాద్ రూరల్: ఉరేసుకొని యువతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన పట్టణంలో సోమవారం జరిగింది. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. ఒడిశా రాష్ట్రం కందమల్ జిల్లా స్తంభాద్రి గ్రామానికి చెందిన మాలిక్ కుమార్తె చంద్రమా (22) చిన్ననాటి నుంచి ముంబైలో ఉండేది. గతేడాది ఇంటికని కోణార్క్ ట్రైన్‌లో వెళ్తుండగా ఒడిశాకు చెందిన అనిల్‌కుమార్‌తో పరిచయం ఏర్పడి ప్రేమగా మారింది. కొన్ని రోజుల తర్వాత ఇద్దరు పెండ్లి చేసుకొని మానుకోటలో ఓ ఇంట్లో కిరాయి ఉంటున్నారు. అనిల్ కుమార్ ఇంటి వద్ద ఏ పనీ చేయడం లేదని, తరచూ గొడవ పడుతున్నట్లు తల్లిదండ్రులకు ఫోన్‌లో చెప్పగా వారు సర్ది చెప్పారు. కాగా, ఈ నెల ఒకటిన ఇంట్లో ఎవరూ లేని సమయంలో చంద్రమా ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఇంటి యజమాని ఫోన్ చేస్తే వచ్చినట్లు ఆమె తల్లిదండ్రులు పేర్కొన్నారు. తమ అల్లుడు పనికి పోయిన వెంటనే క్షణికావేశంలో ఉరేసుకున్నదని, తమకు ఎవరి మీద అనుమానం లేదని మృతురాలి తండ్రి ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పేర్కొన్నారు.

## సైబర్ వలకు చిక్కి విలవిల

### రూ.45 వేలు పోగొట్టుకున్న టీచర్

మహబూబాబాద్ రూరల్, మార్చి 3 : సైబర్ వలకు చిక్కి పట్టణంలో ఓ వ్యక్తి రూ.45వేలు పోగొట్టుకున్నాడు. టౌన్ సీఐ దేవేందర్ కథనం ప్రకారం.. పట్టణంలోని పత్తిపాకకు చెందిన కే శ్రీనివాస్ టీచర్‌గా పని చేస్తున్నాడు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి, మీ దగ్గర లాండ్ ఉందా.. సెల్ టవర్ పెట్టడానికి లీజ్‌కు కావాలని అడిగారు. శ్రీనివాస్ ఉందని చెప్పాడు. లీజుకిస్తే నెలకు రూ.లక్ష ఇస్తామనడంతో సెల్ టవర్ పెట్టుకోవడానికి ఒప్పుకున్నాడు. మళ్లీ ఫోన్ చేసి అగ్రిమెంట్ చేయడానికి రూ.5వేలు కావాలని, వెంటనే పంపమనగా, అతడి అకౌంట్‌లో డబ్బులు జమ చేశాడు. మళ్లీ పది రోజుల తర్వాత ల్యాండ్‌కు ఐటీ చెల్లించాలని రూ.40వేలు అవుతుందని చెప్పడంతో అకౌంట్‌కు ట్రాన్స్‌ఫర్ చేశాడు. అనుకున్న టైమ్‌కు లీజ్ అమౌంట్ పంపించక పోవడంతో శ్రీనివాస్ ఫోన్ చేయగా స్విచ్‌ఆఫ్ రావడంతో మోసపోయినట్లు గమనించి సైబర్ క్రైంను సంప్రదించినట్లు పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

దంతాలపల్లి :రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన మండల కేంద్రంలో సోమవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. దాట్ల గ్రామానికి చెందిన దొనికెన సుభద్ర దంతాలపల్లికి వచ్చి తిరిగి ఇంటికి వెళ్లేందుకు బస్టాండ్ వద్ద బస్సు కోసం వేచిచూస్తున్నది. ఈ క్రమంలో లారీ ఢీ కొట్టడంతో సుభద్రకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108వాహనంలో ఏరియా వైద్యశాలకు తరలించారు.

## బాధిత కుటుంబానికి చేయూత

పెద్దవంగర, మార్చి 3 : మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామానికి చెందిన తాటిపాముల శ్రీనివాస్ ఇటీవల క్యాన్సర్‌తో మృతి చెందగా, నిరుపేద కుటుంబానికి సోమవారం పలువురు చేయూతనిచ్చారు. 50కిలోల బియ్యం, నగదును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు శ్రీనివాస్, మల్లికార్జునాచారి, వెంకన్న, మల్లేష్, ఎల్లయ్య, రమేశ్, యాకన్న, స్వామి చరణ్, సైదులు, ఎల్లయ్య, అనిల్ పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షల ఏర్పాట్ల పరిశీలన

మరిపెడ, మార్చి 3 : రేపటి నుంచి జరగనున్న ఇంటర్ పరీక్షల ఏర్పాట్లును సోమవారం మరిపెడ తహసీల్దార్ సైదులు, ఎస్సై సతీశ్ సోమవారం పురపాలక సంఘం పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, మోడల్ స్కూల్‌లోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. ఎండ తీవ్రత పెరుగుతున్నందున తాగునీరు, ఫస్ట్ ఎయిడ్‌తోపాటు ఆరోగ్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

jobs Apply Now!

★లేడీ టెలికాలర్స్, బ్యాగ్‌రౌండ్ పెయింటర్స్, కార్టూన్స్ వేసే ఆర్టిస్టులు వెంటనే కావలెను. సంప్రదించండి: 8074288199, హైదరాబాద్.
NT-329857

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

# అనువైన ప్రదేశంలో జీపీ ఉండాలి

ఎంపీడీవోకు వినతి ప్రతం అందిస్తున్న తండావాసులు

నర్సింహులపేట, మార్చి 3: గోల్‌బోడ్కతండా జీపీని అన్ని తండాలకు అనువైన ప్రదేశంలో ఉంచాలని సోమవారం గోల్‌బోడ్కతండా జీపీ పరిధిలోని వివిధ తండాలకు చెందిన ప్రజలు సోమవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఎంపీడీవో యాకయ్యకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. నూతనంగా ఏర్పాటైన తండాకు సంబంధించిన పల్లెప్రకృతి వనం, క్రీడాప్రాంగణం, నర్సరీ, శ్మశాన వాటిక, జీపీ భవనం కోసం భూమి ఉన్నా, జీపీ భవనాన్ని ధన్‌సింగ్ తండాలో నిర్మించారని, ప్రస్తుతం పాఠశాలలో ఉన్న జీపీ వస్తువులు తరలిచేందుకు ప్రయత్నం చేస్తున్నారని, దానిని నివారించి అందరికీ అందుబాటులో జీపీ ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

## అన్ని యూనిట్లలో టెండర్లు నిర్వహించాలి

కొత్తగూడ : ఏజెన్సీ ప్రాంతాల్లో తునికాకు టెండర్లు ఆలస్యమయ్యాయని, వెంటనే నిర్వహించడంతోపాటు ప్రూనింగ్ పనులు చేపట్టాలని అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి గుజ్జు దేవేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం కొత్తగూడ మండల అటవీశాఖ కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ మనోజ్‌కు అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ..తునికాకు టెండర్లు ఆలస్యమవడంతో ఆదివాసీ ప్రజలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఏర్పడిందని, తక్షణమే టెండర్లు నిర్వహించి ప్రూనింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు.

**తునికాకు రోలింగ్ పనులను ప్రారంభించాలి**

గార్ల, మార్చి 3 : తునికాకు రోలింగ్ పనులు వెంటనే ప్రారంభించాలని అఖిల భారత కూలీ సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సక్రు సోమవారం డీటీ సంజీవకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం యూ నిట్ల టెండర్లు వెంటనే వేయాలని, కట్టకు రూ.6 ఇవ్వాలన్నారు. ఆదివాసీ